# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

- రాచకొండ సీపీ తరుణ్ జోషి
- ఎన్నికల నిబంధనల మీద అన్ని స్థాయిల సిబ్బందికి అవగాహన
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న కానిస్టేబుళ్ల నుంచి డీసీపీ స్థాయి అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో పూర్తి చేస్తామని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌తో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీ పీలతోపాటు కానిస్టేబుళ్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచిం చారు. లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కషి చేయాలన్నారు. రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశిం చారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ఎన్నికల విధులకు సంబం ధించిన నిర్దిష్టమైన సూచనలను క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బం దికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల ను ఎప్పటికప్పుడు తెలు సు కోవా లన్నారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగిం చేలా ప్రవర్తించే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా వేసి ఉంచాలని సూచిం చారు. ఎన్నికల నిర్వహణలో క్రిటి కల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల నిర్లక్ష్యం చేయ కూడదని, ఎన్నికల నిర్వహణ పరిక రాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేర్పాట్లతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచిం చారు. రౌడీ షీటర్స్‌ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్న వారిని బైండోవర్ చేయాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, పద్మజ, సునీత రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఇందిర, కరుణాకర్, చంద్ర మోహన్, అదనపు డీసీపీలు రఫిక్, శ్రీనివాస్ కుమార్, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్‌తోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

## సమీక్షా సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ): రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. సోమవారం కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళి పరిధిలోనే పనిచేయాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీకి వత్తాసు పలకకుండా.. నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో జిల్లా సరిహద్దులు, పార్లమెంట్ నియోజకవర్గ సరిహద్దులు, ఇతర అవసరమైన చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అక్రమంగా తరలించే డబ్బు, మద్యం.. వంటి వాటిని అరికట్టేందుకు పోలీసులు పకడ్బందీ వ్యూహంతో పని చేయాలన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా.. అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో సమస్యలు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. రౌడీ షీట్స్, సస్పెక్టడ్ షీట్స్, హిస్టరీ షీట్స్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు, పోస్టులపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో పాటు అలాంటి పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, పద్మజ, సునీతా రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఇందిర, కరుణాకర్, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- లోక్‌సభ ఎన్నికలకు పటిష్ఠ ఏర్పాట్లు
- ఎన్నికల నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి
- సమీక్షా సమావేశం నిర్వహించిన రాచకొండ సిపి తరుణ్ జోషి



మన తెలంగాణ/సిటీ బ్యూరో: లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇతర అధికారులతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగార రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలనీ, ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కిందిస్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో సమయంలో ఎదురైన సమస్యలను, సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర , మల్కాజిగిరి డీసీపీ పద్మజ , మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, ఎడిసిపి ఎస్‌బి రఫీక్, ఎలక్షన్ సెల్ ఎడిసిపి శ్రీనివాస్ కుమార్, ఏసిపి శ్రీధర్ రెడ్డి, ఏసిపి నరేందర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.